

## విశాఖ డెయిరీ పాడి రైతులకు సంక్రాంతి బోనస్ చెక్కులు పంపిణీ!

**విశాలాంధ్ర-బుచ్చయ్యపేట:** మండలంలోని కోమలపూడి లో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ , కొమ్మలపూడి సర్పంచ్ గేదెల వెంకయ్యమ్మ ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గం పరిధిలో ఉన్న విశాఖడైరీ రైతులకు సంక్రాంతి పండుగ బోనస్ నగదు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గం పరిధిలో ఉన్న పాల సొసైటీ రైతులకు 5 కోట్ల 64 లక్షల 36 వేల 926 రూపాయల నగదు పంపిణీ చేశారు. కీర్తిశేషులు ఆడారి తులసిరావు సతీమణి జయమ్మ , ఎలమంచిలి మునిసిపల్ చైర్మన్ రమాదేవి , చోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు చేతుల మీదుగా పాడి రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులకు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేశారు.

## విద్యార్థులలో చదువుతోపాటు నైపుణ్య అభివృద్ధిని పెంపొందించాలి

### 10, 11 డావిన్సీ ఉత్సవ్ 2025 : ఎం.డి కర్రి సుందరయ్య

**విశాలాంధ్ర-మునగపాక:** విద్యార్థులకు చదువే లక్ష్యం కాదని చదువుతోపాటు శారీరక, మానసిక, సాంస్కృతిక ,నైపుణ్యాలను పెంపొం దించాలని సదుద్దేశంతో ఉత్సవ 2025 కార్యక్రమాన్ని ఈనెల 10,11 తేదీలలో నిర్వహిస్తున్నట్లు డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య ,డైరెక్టర్ రమణాజి, పాఠశాల ప్రధానాచార్యులు మీనా మిశ్రా తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల నందు జనవరి 10, 11 తేదీలలో డావిన్సీ ఉత్సవ్ 2025 లో భాగంగా నర్సరీ నుంచి 12 వరకు ఉండి నాలుగు హౌసెస్ గా విభజించబడి వారిలో వారికే ఇంటర్నల్ స్పోర్ట్స్ కాంపిటీషన్, ఎడ్యుకేషన్లో క్విజ్, రామానుజమ్ టాలెంట్ టెస్ట్, డావిన్సీ సైంటిస్ట్ వంటి అనేక విద్యాపరమైన పరీక్షలను నిర్వహించి వారి జ్ఞానాన్ని పెంపొందిం చుకోవడమే కాకుండా శారీరక, దృఢత్వాన్ని పెంపొందించే ఫిజికల్ ఫిట్నెస్ వంటి కార్యక్రమాలతో అద్వితీయంగా కార్యక్రమాన్ని నాలుగు హౌసెస్ మధ్య క్రీడా వాతావరణము తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలతో జోడించి 10 ,11 తేదీలలో వారి ప్రతిభ నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించడానికి తల్లిదండ్రులు సహకారంతో, పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో జరుగుతున్నటు వంటి కార్యక్రమం అద్వితీయం అని తెలియజేశారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాల్లో చూడడానికి తల్లిదండ్రులు వారి తోపాటుగా ఈ స్కూల్కి ఆనుకొని ఉన్న చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వచ్చి తిలకించి పండగ వాతావరణాన్ని ముందుగానే చవి చూస్తూ అద్వితీయంగా కుటుంబ సమేతంగా గడుపుతూ ఉంటారని తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు యూనిఫారమ్స్, చీరలు పంపిణీ

**విశాలాంధ్ర -వి. మాడుగుల:** మాడుగుల లో పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి సంక్రాంతి సందర్భంగా యూనిఫామ్స్‌తో పాటు మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలతో పాటు రెండు నెలల జీతం సంక్రాంతి బోనస్‌గా మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తిబాబు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు అందించారు. పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించి ఈ పాలకవర్గం పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్స్ మహిళలకు చీరలు అందించే ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.నారాయణరావు అన్నారు. దీంతో పారిశుద్ధ కార్మికులకు ఈ ఏడాది జీతాలు పూర్తిగా డిసెంబర్ వరకు క్లియర్ చేయడం జరిగిందని సర్పంచ్ యడ్ల కళావతి అన్నారు.

## తామరం రెవిన్యూ లో మూడు వరికుప్పలు దగ్ధం

### తమను ఆదోకోవాలని రైతు కంట కన్నీరు

**విశాలాంధ్ర-మాకవరపాలెం:** మండలంలోని వీపీ అగ్రహారం తామరం రెవన్యు లో వరి కుప్పలు దగ్ధమ య్యాయి. గ్రామానికి చెందిన రొంగల వెంకటరమణకు తామరం రెవెన్యూలో మూడు ఎకరాల భూమి ఉంది. ఇటీవల పండిన వరివంట కుప్పలుగా వేసుకున్నాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో గురువారం మూడు కుప్పలు దగ్ధమయ్యాయి. దీంతో సుమారు 80 బస్తాలు దిగుబడి వచ్చే కుప్పలు కాలిపోవడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ మరియు పోలీసులు పాల్గొన్నారు.

## ఆటో నుంచి జారిపడి విద్యార్థిని మృతి

**విశాలాంధ్ర-యస్.రాయవరం:** మండలంలో పెనుగొల్లు పంచాయతీ పరిధిలోని సోముదేవుపల్లి వద్ద ఆటో నుంచి జారిపడి విద్యార్థిని మృతి చెందిన సంఘటన జరిగింది. యస్. రాయవరం పోలీసులు అందించిన వివరాల ప్రకారం లింగరాజుపాలెం గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి బాలికల వసతి గృహం కు చెందిన పదవ తరగతి చదువుతున్న పాము యోగిత (16) సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో రోలుగుంట మండల కొండపాలెం గ్రామానికి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదే ఆటో లో ప్రయాణిస్తున్న తోటి విద్యార్థులు చూసి ఆపి హుటాహుటిన నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక కు తీవ్ర గాయం కారణంగా మృతిచెందింది. సంఘటన తెలుసుకున్న సిఐ ఎల్. రామకృష్ణ నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాలిక వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన జరిగే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడాలని ప్రయత్నం చేస్తున్నప్పుడు పడిపోయినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**విశాలాంధ్ర-సబ్బవరం:** సబ్బవరం మండలంలో సబ్బవరం-01 సెక్షన్ పరిధిలోని 33/11 కెవి సబ్బవరం సబ్ స్టేషన్ లో న్యూ బేకర్స్ కన్స్ట్రక్షన్ వర్క్ కారణంగా 33కేవీ సబ్బవరం ఫీడర్ ఎల్ సి ఇవ్వడం జరగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈనెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని గ్రామాలు సబ్బవర%శీ%, తవ్వవనిపాలెం , అమృతాపురం , గొల్లలపాలెం, పైడివాడ, ఆసకపల్లి, ఇరువాడ పంచాయతీ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపీఈపిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

## ఇంకుడు గుంతల ఏర్పాటుతోనే పారిశుధ్య మెరుగు

**విశాలాంధ్ర-బుచ్చయ్య పేట:** మండలం లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు అన్నారు బుచ్చయ్య పేట మండలం బంగారు మెట్ట గ్రామపంచాయతీ పరిధిలో 42 ఇంగిడి గుంతలను గురువారం నిర్మించారు ఎన్ఆర్జిఎస్ పథకంలో భాగంగా గ్రామానికి 42 ఇంక్రిగుంతలను ఏర్పాటుకు గుర్తించమని ఆయన అన్నారు. మరికొన్ని ఇంకుడు గుంతలు అవసరమైనచోట ఏర్పాటు చేయటానికి దర ఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు ఇంట్లో వాడుకనేరు బయటికి పోవడానికి మార్గం లేని వారు ఇంకుడు గుంతల వల్ల ప్రయోజనం పొందవచ్చని అన్నారు ప్రతి ఒక్కరు ఇంకిడుగుంతలో ఏర్పాటు చేసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు ఆయన వెంట వీఆర్పి కనక పాల్గొన్నారు.

## ఆలయ అర్చకుడిపై దాడి దురదృష్టకరం

**విశాలాంధ్ర-బుచ్చయ్య పేట:** సర్వజన హితం కోరుకునే ఆలయ అర్చకుడిపై దాడి చేయడం దురదృష్టకరమని ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ కార్యదర్శి సుసర్ల హరి అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు శంకరమఠం బజార్లోని నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చకత్వం చేస్తున్న నూతలపాటి నాగేశ్వర శర్మపై అగంతకుడు అమానుషంగా భౌతిక దాడి చేయడంతో పాటు దుర్భాషలాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం వడ్డాదిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.భగవంతుడికి భక్తుడికి అనుసంధానమై సర్వేజన సుఖినోభవంతు అంటూ దీవెనలు అందించే అర్చకుడిని పిడుగుద్దులు గుద్దటం అత్యంత హేయమైన చర్యగా హరి పేర్కొన్నారు.అర్చకులపై ఇలాంటి భౌతిక భౌతిక దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఎస్ సి మోడల్ పేపర్లు పంపిణీ చేసిన యుటిఎఫ్

**విశాలంధ్ర-అచ్యుతాపురం:** యుటిఎఫ్ వారు అందిస్తున్న మోడల్ పేపర్లు విద్యార్థులకు , ఉపాధ్యాయులకు చక్కగా ఉపయోగపడుతున్నాయని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మద్దిల నానాజీ అన్నారు. గురువారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో గల పలు ఉన్నత పాఠశాలలకు యుటిఎఫ్ చే తయారు చేయబడిన పదవ తరగతి మోడల్ పేపర్ల మెటీరియల్లను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలగా యుటిఎఫ్ వారు మోడల్ పేపర్లు విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రవివర్మ, మారిశెట్టి వెంకట అప్పారావు , షేక్ సలీం, జిఎస్ ప్రకాష్, కొండబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## వాటర్ స్కీములను పరిశీలించిన డిప్యూటీ సీఈవో

**విశాలాంధ్ర-మాకవరపాలెం:** తాగునీటి ప్రాజెక్టులను జడ్పి డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మండలంలోని గిడుతూరు, లచన్నపాలెం గ్రామాల్లో ఉన్న భారీ తాగునీటి ప్రాజెక్టులను పరిశీలించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులను కూడా సందర్శించి, వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివారెడ్డి పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో సంక్రాంతి శోభ

### శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి వేడుకలు

**విశాలాంధ్ర-పాయకరావుపేట :** పట్టణంలోని పత్రి వారి వీధిలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, భోగి మంటలు, భోగి పళ్ళు పోయుట, గాలిపటాలు ఎగరవేయడం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అందరిని అలరించారు. ముఖ్య అతిదులుగా వైసీపీ నాయకులు జగతా శ్రీను, వార్డు సభ్యులు నారపురెడ్డి పద్మావతి, విరాధి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగుతున్న తెలుగువారి సాంప్రదాయ పండుగలను పాఠశాలలో నిర్వహించి విద్యార్థులకు తెలియజేయడం హర్షనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి విద్యావంతులుగా రాణించి, బావి భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ఎస్. వివేక్, హైమ, ఉపాధ్యాయులు ప్రకాష్, సత్యనారాయణ, గణపతి, ప్రభాకర్, రాజేశ్వరి, తులసి, సూర్యావతి, నాగ దుర్గ, సిద్ధి, భాగ్య, దేవి, రాణి, రోజా, లక్ష్మి, రేవతి, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

**విశాలాంధ్ర-పాయకరావుపేట:** మండలంలోని పెదరామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో, హరిదాసు, రైతులు, పల్లెటూరి ప్రజల వేషధారణలో అందరిని అలరించారు. కోలాటలు, సంక్రాతి గొబ్బెమ్మలు, భోగి మంటలు వేసి విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థు లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఎస్. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు గాలి వెంకట గోవిందరావు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి, సంక్రాంతి, కనుమ విశిష్టతలను విద్యార్థులకు వివరించారు.

### పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

**విశాలాంధ్ర-యస్. రాయవరం :** పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మండలంలో పెట్టు గోళ్లపల్లి, గుర్రాజుపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాలు చేసుకున్నారు. భోగి మంట, ముగ్గులు పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కర్రి ధర్మారావు, టిడిపి సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### సంక్రాంతి సంబరాలు పోస్టర్ విడుదల

**విశాలాంధ్ర-యస్. రాయవరం :** మండలంలో పెదగుమ్ములూరు గ్రామం లో పిఆర్టియు ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలు పోస్టర్ ను సిఐ ఎల్. రామకృష్ణ ఆవిష్కరిం చారు. సిఐ మాట్లాడుతూ.... వాలీబాల్ టోర్నమెంట్‌లో యువకులంతా క్రీడా స్ఫూర్తితో అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పిఆర్టియు ను ఆయన అభినందించారు .మరియు ముగ్గుల పోటీల వలన మహిళలు గల సృజనాత్మకత ప్రపంచాన్ని పరిచయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టీయు మండల అధ్యక్షులు భద్ర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

**విశాలాంధ్ర-అనకావల్లి:** పట్టణంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిం చారు. దీనికి ముఖ్యఅతిథిగా డీజీఎం. హనుమంతరావు, ఏజీఎం శివరాం, ఆర్ ఐ రవికుమార్, కోఆర్డినేటర్ పార్వతీష్ , నజీని, గ్రేసి, తదితరులు పాల్గునారు. ప్రిన్సిపాల్ కె. రాక మాట్లాడుతూ. సంక్రాంతి పండుగ అంది మన తెలుగు వారి ప్రతి ఒక్కరికీ ఇంట్లో ప్రత్యేకంగా జరుపుకునేది అన్నారు. భోగిమంటలు వేసి మన కష్టాలను బాధలను భోగిమంటలో వదిలేసి నూతన వెలుగులతో అత్యుత్సాహంగా జీవితాన్ని మంచి పురోహితులు సాధించడానికి బంధు మిత్రులతో కలిసి ఆనందించే సంక్రాంతి పండుగ అనకాపల్లి నారాయణ స్కూల్ లో కే రవికుమార్ ప్రిన్సిపాల్ కేర్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనతో సంక్రాంతి ముగ్గులు, భోగిమంటలతో అత్యంత ఘనంగా నిర్మించారు.

**రవీంద్రభారతిలో :** స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతుంది. అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు. ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణం అంటారు. దక్షిణం వైపు కనిపించే క్రమం దక్షిణాయణమని రవీంద్రభారతి ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ యెన్. వెంకటేష్ అన్నారు. ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య ఘడియలలోనే పరమపదించారని సీ.జీ.యం జీ.ఆర్. వసంత అన్నారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ జి. విజయ్ అన్నారు. కార్యక్రమములో పాఠశాల ఏ. జి. ఎం మూర్తి, డి.ఐ. గోవింద్, ఉపాధ్యాయులు, పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## చెరకు టన్నుకు రూ. 3,151 నిర్ణయం

**విశాలాంధ్ర-కె.కోటపాడు :** చెరకు మద్దతు ధర 2024-2025 సంవత్సరంనకు టన్ను కు రూ.3,151ల చొప్పున నిర్ణయించడం జరిగిందని చోడవరం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని అలమండ భీమవరం చెరుకు కాటా వ్యవసాయ అధికారి కృష్ణమూర్తి తెలిపారు.గురువారం ఉదయం కాటావద్ద తూనికను గ్రామ సర్పంచ్ తర్రా సన్యాసమ్మశేషు, కాటా అధికారులు ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ పేమెంట్స్ నేరుగా రైతు అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు . ప్రస్తుతం చెరకు తోలుతున్న రైతుకు అడ్వాన్స్ పేమెంట్ గా టన్నుకు రూ.2,600లు ఇస్తున్నట్టు ఏఓ కృష్ణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ మెన్ పైడిరాజు, సిబ్బంది, రైతులు ఎలిశెట్టి ఈశ్వరరావు, కర్రి సింహాచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**విశాలాంధ్ర-నబ్బవరం:** ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం బహిరంగ సభ కారణంగా సిపిఎం నేతలను గృహ నిర్బంధం చేయడం అప్రజాస్వామికమని మండల సిపిఎం కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఖండించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపి వేయాలని,స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నక్కపల్లి లో బల్క్ డ్రగ్ పార్క్ ను నిర్మించడం వల్ల ఆ ప్రాంతం విషపూరితమై ప్రజా జీవనానికి భంగం వాటిల్లుతుందని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల రమణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## లచ్చన్నపాలెం లో లేగదూడల ప్రదర్శన

**విశాలాంధ్ర-మాకవర పాలెం:** గురువారం లచ్చన్నపాలెం గ్రామంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. పశుపోషణ పై పాడి రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా లోని లేగదూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమలలో జిల్లా అధికారి ఈఓడీఎల్ డీఏ డా.బి ప్రసాదరావు, లేగ దూడల పెంపకంలో మెళకువలు, వాటికి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి నరేష్, మాకవరపాలెం, రావపల్లి పశు వైద్యులు, డా.ఆర్.ప్రతాపకుమార్ , డా.. మణిదీప్, డా.ఎ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉత్తమ లేగదూడలకు బహుమతులు, ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగింది.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు సాంకేతిక శిక్షణ

**విశాలాంధ్ర-వి.మాడుగుల:** మాడుగులలో గురువారం ఫీల్డ్ అసిస్టెంట్లకు సాంకేతిక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణకు మాడుగుల, చీడికాడ, బుచ్చయ్యపేట మండలాలకు చెందిన ఫీల్డ్ అసిసెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీఎస్, ఏపీఓలు, క్లస్టర్ ఏపీడీ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో కొలతలపైన అవగాహన కల్పించారు. ఏ పనులు అధికంగా గుర్తించాలి అన్నది వివరించడం జరిగింది. ఈ కారక్రమంలో ఏపీఓ మురళీ పాల్గొన్నారు.

## పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం ను కలిసిన సందీప్

**విశాలంధ్ర-అచ్యుతాపురం:** విశాఖపట్నంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటకు విచ్చేసిన ప్రధానిమంత్రి నరేంద్ర మోడీని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమక్షంలో మండల జనసేన పార్టీ యువనాయకులు పీలా సందీప్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## లక్కవరంలో వృద్ధురాలి దారుణ హత్య

**విశాలాంధ్ర-చోడవరం:** మండలంలోని లక్కవరం గ్రామంలో ఓబుల్ రెడ్డి నరసమ్మ(60) అనే వృద్ధురాలు గురువారం పొలం పనులు చేసుకోవడానికి వెళు తుండగా ఆమెను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. స్థానికులు, కుటుంబీకులు కథనం ప్రకారం బంగారం కోసం నరసమ్మను హత్య చేశారని చెబుతున్నారు. మృతురాలికి భర్త ఓబుల్ రెడ్డి నరసింహమూర్తి, ఇద్దరు కుమారులు ఉన్నారు. దీనిపై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## జంపాపాలెం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**విశాలాంధ్ర-యలమంచిలి:** మండలంలోని జంపాపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో, హరిదాసు వేషాలు, గంగిరెద్దుల వేషాలు రకాల సాంప్రదాయమైన క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధమైన కట్టుబాటులతో వస్త్రా అలంకరణ అందర్నీ ఆకట్టుకున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె ఆర్ ఏ నాయుడు, బి. సత్యనారాయణ, సుధాకర్, శివ, కృష్ణారావు, శ్రీను, షబీర్, సుబ్బారావు, నాగరాజు, చిట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసిన బిజెపి మండల అధ్యక్షులు మళ్ల కాళేశ్వరరావు



**విశాలాంధ్ర-మునగపాక:** విశాఖపట్టణంలో నిర్వహించిన బహిరంగ సభకు విచ్చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నూతనంగా ఎన్నికైన మునగపాక మండల బీజేపీ అధ్యక్షుడు మళ్ల కాళేశ్వరరావు ఏయూ గ్రౌండ్లో కలిసి అభివాదం చేశారు.ప్రధాని మోడీని కలిసిన అతితక్కువ మందిలో తాను ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని మళ్ల కాళేశ్వరరావు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**విశాలాంధ్ర- యలమంచిలి :** మండలంలోని సోమలింగపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి బొడ్డేటి సూర్యప్రకాశరావు సహాయ సహకారాలతో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా మాట్లాడుతూ ప్రతి యేడాది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, మెటీరియల్స్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కర్రి ఝాన్సీ, పాఠశాల కమిటీ చైర్మన్ పొలమర శెట్టి నాగ విశ్వేశ్వరరావు, బొడ్డేటి ప్రసాద్, కర్రి స్వామి, ఉపాధ్యాయులు పిళ్ళా శ్రీనువాసరావు, కిషోర్, సంజీవ కుమార్, చక్రవర్తి, పద్మజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ పాడిరైతులకు సంక్రాంతి బోనస్

**విశాలాంధ్ర - అచ్యుతాపురం :** హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్నా పాడిరైతులకు సంక్రాంతి బోనస్ ఇస్తున్నామని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. గురువారం ఆయన మండలంలో ఎరుకురెడ్డిపాలెం గ్రామంలో హెరిటేజ్ 26 మంది పాడిరైతులకు రూ.1,55000 సంక్రాంతి బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులకు సంవత్సరానికి రెండుసార్లు బోనస్ ఇస్తున్నామని, ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు . పాడిరైతుల పశువులకు రాయితీపై కృత్రిమ గర్భాధారణ రూ. 50 , కృత్రిమ గర్భాధారణ (ఆడదూడ జన్మించుటకు) రూ. 500 కు చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో అప్పారావు, రత్నం, పెంటారావు, అప్పలరాజు, నర్సింగరావు, పైడిరాజు, నాగరాజు పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు .

## జనసేన చేయూత



**విశాలాంధ్ర-యస్.రాయవరం :** మండలంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన ఆర్థిక, అనారోగ్య కారణాలతో సతమతమవుతున్న ప్రగడ బాబ్జీ కుటుంబానికి జనసైనికులు అండగా నిలిచారు. శానాపతి బాబురావు (మాష్టారు) ఆధ్వర్యంలో దాతల నుండి సేకరించిన 67,500 జనసేన పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల గణేష్ చేతులమీదుగా వారి కుటుంబానికి అందచేసి వారి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పికొండ బుజ్జి,శానాపతి లోవరాజు,వంగలపూడి నానాజీ,జంప శ్రీనివాస్,వంగలపూడి రాము, టేకు చందు,దమ్మ రాజు,శానాపతి శ్రీరామ్ కుమార్,ప్రగడ శ్రీనివాస్, ప్రగడ పోతురాజు,సమ్మెంగి శ్రీనివాస్, సమ్మెంగి వికాస్,తర్ర బాలు, గుర్రం బాబి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.